నేటి దినపత్రిక
18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 26 అక్టోబర్ 2024 | పేజీలు : 10



# ఏసీబీ వలకు చిక్కిన ఘట్‌కేసర్ మున్సిపల్ ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్

ఘట్కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 25):వినాయక నిమిజ్జనం సందర్భంగా క్రేన్‌లు ఏర్పాటు చేసిన కంట్రాక్టర్‌కు బిల్లులు మంజూరు చేసేందుకు రూ.80 వేలు లంచం తీసుకుంటు ఘట్ కేసర్ మున్సిపల్ ఏఈ రాజశేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ సన్నీ లను ఏసీబీ అధికారులు శుక్రవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ రంగారెడ్డి యూనిట్ డీఎస్పీ అనంద్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఘట్ కేసర్ మున్సిపల్ కాంట్రాక్టర్ శివరాత్రి కుమార్ వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా టెండర్‌లో పాల్గొని ఎదులాబాద్ లక్ష్మీ నారాయణ చెరువు వద్ద 3 క్రేన్‌లను ఏర్పాటు చేశాడు. మిగతా 3లో

# ఢిల్లీకి రాజైనా... తల్లికి కొడుకే...

- రాష్ట్ర స్థాయిలో ఉన్నతమైన పదవిలో ఉండి అందరికీ స్పీకర్ సార్ అయినా మీ అందరికీ మాత్రం అన్ననే..
- మహాలక్ష్మి పతకం లబ్దిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసిడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25): మహాలక్ష్మి పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్స్‌ను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ పట్టణంలోని డా. బి.ఆర్ అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో ఊరూరా తిరుగుతూ హామీలను ఇచ్చాను ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని తపన ఉన్నది కానీ గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అల్లక ల్లోలం చేసిండు, అక్షరాలా ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసింద మిగతా 3లో



# 'పల్లవి' పనితనం

## విలువైన ప్రభుత్వ భూములు మాయం

- అన్నీ తెలిసినా... అంజానీ కొడుతున్న సంబంధిత అధికారులు ప్రభుత్వాలు మారినా... భూములకు రక్షణ కరువు
- సర్కారీ భూముల్లో అక్రమంగా వెలిసిన పల్లవి, మెలుహ పాఠశాలలు
- సుమారు రూ.300 కోట్ల విలువైన 20 ఎకరాల ప్రభుత్వ భూమి గయాబ్
- నిరుపేదలు చిన్న ఇల్లు కట్టకుంటే నిర్ధాక్షిణ్యంగా కూలుస్తుండ్రు మరి... పీవోటీ చట్టాలు ఈ సంస్థలకు వర్తించవా.?




మొయినాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25) : రాష్ట్రంలో పార్టీల మధ్య అధికారం బదిలీ అయినా... ప్రభుత్వ భూములకు మాత్రం రక్షణ లేకుండా పోయింది. మిగతా 2లో



# పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట

- శంకర్ చైర్మన్ కావడం శుభసూచకం
- రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 25) : రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేసి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తామని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మిగతా 2లో

# విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం

- ఎంజెపీటీ ప్రిన్సిపాల్ నరసింహా
- జిల్లాస్థాయి క్రీడా పోటీలో సత్తా చాటిన ఎంజేపీటీ విద్యార్థులు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25) :జిల్లా స్థాయి క్రీడోత్సవాలు రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో గత మూడు రోజులుగా జరుగుతున్నాయి. ఈ క్రీడా పోటీలలో చేవెళ్లలోని ఎంజేపీటీ మియాపూర్ విద్యార్థులు విజయ బావుటా ఎగరవేస్తున్నారు. 3000మీటర్ల పరుగు పందెంలో జిల్లా మొదటి బహుమతి, వాలీబాల్ పోటీలో జిల్లా స్థాయి రెండో బహుమతి, చెస్‌లో జిల్లా స్థాయి రెండో బహుమతి, డిస్క్ త్రోలో జిల్లా రెండో బహుమతులు సాధించారు. కబడ్డీ తదితర పోటీలో విద్యార్థులు పాల్గొనాల్సి ఉంది. పోటీల ప్రారంభోత్సవంలో మియాపూర్ విద్యార్థినీలు కాలబైరవాష్టకం నృత్యం ఆకట్టుకున్నారు. సభికులు సంభ్రమాశ్చర్యాలకు గురి చేయడమే కాకుండా అధికారులు మరోసారి ప్రదర్శింపజేయించుకుని సంతోషపడ్డారు. జిల్లా స్థాయి పోటీలో విద్యార్థులు విజయాలు సాధించేందుకు కృషి చేసిన పీఈటీ ధనలక్ష్మి, ఎస్కార్ట్ టీచర్స్ పుష్యరాగం, సుశీల, అక్షితరెడ్డిలను ప్రిన్సిపల్ నరసింహ అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నరసింహా అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నరసింహా మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. జిల్లా స్థాయి పోటీలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించి ఎంజేపీటీ మియాపూర్ పేరు తీసుకొచ్చారన్నారు. విద్యార్థులు మరిన్ని బహుమతులు సాధించేందుకు ఎంజేపీటీ మియాపూర్ ఉపాధ్యాయ బృందం, ప్రిన్సిపాల్ సహకారం ఉంటుందన్నారు.

# ‘పల్లవి’ పనితనం




**మొదటిపేజీ తరువాయి...** మొయినాబాద్ మండలం హైదరాబాద్‌కు చేరువలో ఉండడంతో ఇక్కడ ఇంజనీరింగ్ కాలేజీలతో పాటు పలు కార్పొరేట్ విద్యాసంస్థలు అత్యధికంగా ఉన్నాయి. విద్యా సంస్థల పేరుతో కొందరు యజమానులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి కాస్తులో ఉన్న రైతుల వద్ద నుండి అక్రమ లీస్ అగ్రిమెంట్లు చేసుకొని పాఠశాలలు నెలకొల్పారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కొందరు విద్యాసంస్థల పేరుతో అక్రమ దందా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే మండల పరిధిలోని హిమైత్ నగర్ రెవెన్యూలోని సర్వే నంబర్ 4/20, 4/21 సర్వేనెంబర్లతో పాటు 151లోని భూమిని కలిపి సుమారు 20 ఎకరాలు భూమి అన్యాక్రాంతమైంది. ఈ సర్వే నెంబర్లు హైదరాబాద్ – బీజాపూర్ హైవేకు ఆనుకొని అటు గండిపేట జలాశయానికి అతి సమీపంలో ఉంటాయి. అయితే ఈ భూములపై కన్నేసిన పల్లవి ఇంటర్నేషనల్ పాఠశాల, మెలోహా ఇంటర్నేషనల్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు దళిత రైతుల వద్ద లీజు అగ్రిమెంట్ల పేరుతో ఈ భూములను కబ్జా చేసి పాఠశాలలు నడుపుతున్నారు. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ... అక్రమ దందాకు పాల్పడుతున్నారు. సుమారు ఈ సర్కారీ భూముల విలువ అక్షరాల రూ. 300 కోట్ల పైమాటే. రెవెన్యూ రికార్డులో సైతం సర్కారీ భూములుగా నమోదైన ఈ భూములను స్థానిక రెవెన్యూ అధికారులు సైతం కాపాడే ప్రయత్నం చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు ఈ సర్వే నంబర్లలోని భూములను హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన పేదలకు పంటలు పండించుకొని జీవనాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పటికీ... రెవెన్యూ రికార్డులోని కబ్జాకాలంలో వీరి పేర్లే ఉన్నాయి. కానీ వారి వద్ద నుండి కొనుగోలు చేసి విద్యాసంస్థలు నెలకొల్పినట్లు విద్యాసంస్థల యాజమాన్యాలు చెప్పుకోవడం గమనార్హం. ప్రభుత్వ భూములు పంటలు పండించుకోవడానికి తప్ప అమ్ముకోవడం గాని ఇతరులకు బదిలీ చేయకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. కానీ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూముల్లో విద్యాసంస్థలు నెలకొల్పి అక్రమ దందాకు పాల్పడుతున్న యాజమాన్యాలపై రెవెన్యూ అధికారులు ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. అసైన్డ్ భూములు ఎవరైనా అమ్ముకుంటే పి ఓ టి చట్టప్రకారం రెవెన్యూ అధికారులు ఆ భూమిని తిరిగి జప్తు చేసుకొని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవాలని నిబంధనలు ఉన్నాయి. కానీ ఆ భూములను జప్తు చేసే ఆలోచన ఏ రెవెన్యూ అధికారికి గాని, కలెక్టర్ గాని చేయకపోవడం దురదృష్టకరం. మొయినాబాద్ మండలానికి ఏ రెవెన్యూ అధికారి వచ్చినాఈ పాఠశాలల నుండి వారికి రావాల్సిన ముడుపులు అందుతాయి కాబట్టే... ఎవ్వరూ దీన్ని పట్టించుకోరనే ఆరోపణలు ఉన్నాయి. మండలంలో ఉండేందుకు ప్రభుత్వ భూమిలో నిరుపేదలు చిన్నపాటి ఇల్లు కట్టకుంటే ఆగమేఘాలమీద రెవెన్యూ అధికారులు అక్కడ వాలిపోయి జేసీబీలు, పోలీసులతో వాలిపోయి నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తున్న అధికారులు ఈ ప్రైవేటు పాఠశాలల వద్దకు ఎందుకు వెళ్లడం లేదన విమర్శలు వినిపిస్తున్నాయి. 111 జీవోకు విరుద్ధంగా గండిపేట్ ఒడ్డున ఈ పాఠశాలలను నిర్మించి పాఠశాలల మలమూత్రాలను గండిపేట్ జలాశయం లోకి వదిలేసి మంచినీటి చెరువును కలుషితం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అండతో నెలకొల్పిన ఈ విద్యాసంస్థలపై ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విలువైన భూములను కాపాడాలని, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న పాఠశాలలపై ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు.

## డంపింగ్ యార్డును పరిశీలించిన కమిషనర్లు...

మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 25): మణికొండ మున్సిపల్‌లోని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు శుక్రవారం మణికొండ మున్సిపల్ వట్టినాగులపల్లి డంపింగ్‌యార్డులోని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ని షాద్‌నగర్, శంకర్‌పల్లి, తుక్కుగూడ, అమీన్‌పూర్, ఆందోల్, జోగిపేట, ఫిర్జాదిగూడ, నిజాంపేట, తూంకుంట మరియు తూప్రాన్ కమిషనర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, డిప్యూటి ఈఈ. శివసాయి, ఎఈఈ. సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు బాంబు బెదిరింపు




శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25) : బెదిరింపు ట్వీట్ రావడంతో అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్పోర్ట్ భద్రత సిబ్బంది అధికారులు. క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి ఫేక్ గా గుర్తించారు. ఎయిర్ ఇండియా ,ఇండిగో, స్పైస్ జెట్, విస్తారా ఫ్లైట్స్ కి బెదిరింపు ట్వీట్ రిసీవ్డ్ కావడంతో అప్రమత్తమైన సిబ్బంది పూర్తిగా తనిఖీలు నిర్వహించి ఫేక్ ట్వీట్ గా గుర్తించిన అధికారులు ఎక్కడి నుంచి వచ్చింది పంపించిన వ్యక్తులు ఎవరు ఎక్కడి నుంచి పంపించారన్న కోణంలో దర్యాప్తు చేస్తున్న అధికారులు. వారం రోజుల్లో ఐదు సార్లు విమానాలకు బాంబు బెదిరింపు మేయిల్ లు వస్తున్నాయి

ఫేక్ మేయిల్ లతో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీసులకు సవాల్ గా మారింది. విమానంలో బాంబు ఉందంటూ ఫేక్ మేయిల్ రావడంతో సంబంధిత ఎయిర్ లైన్స్ పోలీసులకు ఫిర్యాదు,

ఫిర్యాదు రావడంతో నిఘా వ్యవస్థలను అప్రమత్తం చేసి తనిఖీలు చేపడుతున్న సిఐఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్, స్థానికపోలు

చెకింగ్ చేసిన అనంతరం బాంబు బెదిరింపు ఫేక్ అని తేలడంతో అంత రిల్యాక్స్ అవ్వడం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వారం వ్యవదిలో ఇలాంటి ఫేక్ మెయిల్ రావడం చర్చనీయాంశంగా మారింది తరుచుగా ఫేక్ మెయిల్ రావడంతో అది నిజమా?కాదా? అనేది తేలేవరకు చాలా సమయం పట్టి సమయం వృదా అవుతుంది దింతో పోలీసులకు తలనొప్పిగా మారింది తరుచుగా వస్తున్న బాంబు బెదిరింపులపై నిందితుడి కోసం సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించే పనిలో ఉన్నారు.

## నవంబర్ 7న రంగారెడ్డి జిల్లాకు బీసీ కమిషన్ బృందం రాక

### – కలెక్టర్ శశాంక వెల్లడి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25) : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అభ్య ర్థులకు కల్పించాల్సిన అవస రమైన రిజర్వేషన్ల దామా షాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసు కునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 7న రంగారెడ్డి జిల్లాకు విచ్చే యనుందని కలెక్టర్ శశాంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజ్‌గిరి, వికారాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి నవంబర్ 7న రంగారెడ్డి లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు నివేదించవచ్చని కలెక్టర్ సూచించారు.

## గుండోజి రాఘవాచారి దశదినకర్మలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 25):మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కోఆప్షన్ సభ్యులు గుండోజీ రఘునందన్ చారి సోదరులు వెంకటాచారి, ఆంజనేయ చారి వారి తండ్రి గుండోజి రాఘవాచారి దశ దినకర్మ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జాతీయ అధ్యక్షులు పులిగిల్ల రంగాచారి, మీర్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు లాలుకోట వెంకటాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి పెద్ద కొలిమి బ్రహ్మచారి, తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు గుండోజీ బ్రహ్మచారి, వేణుగోపాల చారి, సంపట్ల అనిల్, విశ్వబ్రాహ్మణ పెద్దలు పాల్గొని రఘునందన చారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట

**మొదటిపేజీ తరువాయి...** శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనకు వెళ్తున్న మంత్రికి షాద్‌నగర్ బైపాస్ రోడ్డులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు విలేకరులతో మాట్లాడుతూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కష్టపడే నైజం కలవాడని, ఏదైనా అనుకుంటే పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నించి సాధించి తీరుతాడని కితాబు ఇచ్చారు. వీర్లపల్లి శంకర్ వ్యవహార శైలి చూసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్‌గా బాధ్యతలు అందించారని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ కావడం షాద్‌నగర్‌కు శుభ సూచకమన్నారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంకళ్ల చెన్నయ్య, అగ్గనూరు విశ్వం, బస్వమప్ప, దంగు శ్రీనివాస్ యాదవ్, కృష్ణారెడ్డి, సర్వర్ పాష, జాంగారి రవి, బాల్‌రాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లికి రాజైనా... తల్లికి కొడుకే...

**మొదటిపేజీ తరువాయి...** దానికి ఇప్పుడు మన ప్రభుత్వం నెలకు ఏడు వేల కోట్ల రూపాయల మిత్తి కడుతుందని తెలిపారు. ఉద్యోగులకు జీతాలు ఇయ్యలేని పరిస్థితి ఉండేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కష్టపడి పరిస్థితిని దారిలోకి తెస్తున్నారని తెపపారు. గతంలో ఒకటో తారీఖు నుండి మొదలు పెట్టి ముప్పై తారీఖు వరకు జీతాలు ఇస్తుండే, ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు వస్తున్నాయియని తెలిపారు. బిఆర్ యస్ పదేళ్ళ పాలనలో తెల్ల రేషన్ కార్డులు ఇయ్యలేదని తెలిపారు. కానీ అన్ని ఇచ్చినం అంటారు.కేటీఆర్, హరీష్ రావుల మాటలు వింటే గజనీ సినిమాలో హీరోలాగా ఉంటాయి, ఓడిపో గానే అన్ని మర్చిపోతున్నారు.. దామగుండంలో నేవీ రాడర్ స్టేషన్ ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2017 లోనే అనుమతులు ఇస్తూ జిఓ ఇచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అటవీశాఖ కు నష్టపరిహారం కోసం ఇచ్చిన 135 కోట్ల రూపాయలు కూడా తీసుకున్నారు. మళ్ళీ విమర్శలు చేస్తున్నారు. మర్చిపోయి మాట్లాడుతున్నారు. ఇంతకు ముందున్న ఓం కు రాజకీయ అనుభవం లేదు. నియోజకవర్గంలో 2014 కు ముందు వేసిన రోడ్లు మాత్రమే ఉన్నాయి, గత పదేళ్ళలో కొత్తగా రోడ్లు వేయలేదు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అందరూ కలిసి ఉండాలని ప్రతి నియోజకవర్గంలో రూ. 170 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాడు. ఇంతకు ముందున్న ముఖ్యమంత్రి తనకోసం, తన కుటుంబం కోసం చేసుకున్నడు, రేవంత్ రెడ్డి చేసేది మాత్రం ప్రజల కోసం మనకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడానికి కష్టపడుతున్నాడు.మనకోసం అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆరోగ్యం బాగుండాలని మనమందరం భగవంతుని ఎల్లప్పుడూ ప్రార్ధించాలి. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాను. వుడా



సమావేశంలో పాల్గొన్న మహిళలు

ఏర్పాటుతో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు, 493 గ్రామాలలో సమగ్రమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామాలలో మౌళిక వసతులు బ్రహ్మాండంగా సమకూర్చడానికి నిధులు వస్తాయి.పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహం ఉంటుందన్నారు. కొత్త పరిశ్రమలు వస్తాయి, లోకల్ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. స్పీకర్ నియోజకవర్గం కాబట్టి వికారాబాద్‌కు 7000 ఇళ్ళు మంజూరు అయ్యాయి. వికారాబాద్ నియోజకవర్గం లో బండల ఇండ్లు లేకుండా చేస్తాను.రాబోయే రోజుల్లో బెల్టు షాపులను కూడా ఎత్తివేసే విదంగా ప్రయత్నం చేస్తాను.వికారాబాద్ నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధికి కావలసిన నిధులను ఇస్తానని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.బ్యాంకు తప్పిదాలతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదు, డిసెంబర్ 9 నాటికి అర్హులై రెండు లక్షల రూపాయల వరకు రుణాలు ఉన్న వారికి రుణమాఫీ పూర్తి అవుతున్నారు.

## మర్రి లక్ష్మన్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో గ్రూప్ -1 పరీక్షలను తనిఖీ చేసిన కలెక్టరు గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)ః :దుండిగల్ లోనిమర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కాలేజీలో నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్ష నిర్వహాణను శుక్ర వారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పోట్రూ తనిఖీ చేసారు. పరీక్ష ప్రశాంతంగా జరుగుతుందా, సిసి కెమెరాలు పని చేస్తున్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష గదులలో తిరిగి పరీక్షల నిర్వహాణను పరిశీలించారు. ఈ పర్యటనలో దుండిగల్ తహసిల్దార్ మతిన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## ఏసీబీ వలకు చిక్కిన ఘట్కేసర్ మున్సిపల్ ఏఈ, వర్క్ ఇన్స్ పెక్టర్

*మొదటిపేజీ తరువాయి...* అందుకు సంబందించిన రూ.10 లక్షల బిల్లులు రావలసి ఉండగా బోడుప్పల్ కార్పోరేషన్ ఏఈ మంగురావు రాజశేఖర్ ప్రస్తుతం ఘట్ కేసర్ మున్సిపల్ ఇంచార్జి ఏఈ గా భాధ్యతలు నిర్వహిస్తున్నాడు. అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ గా మేడే సున్నీలు పలు కారణాలు చెప్పు జాప్యం చేస్తున్నారు. బిల్లు మంజూరు కావాలంటే రూ.1.5 లక్షలు లంచం డిమాండ్ చేశారు. చేసేది లేక ఏసీబీ అధికారులను సంప్రదించాడు. వారి సూచనల మేరకు ఏఈ కి రూ.80 వేలు, వర్క్ ఇన్స్పెక్టర్ కు రూ.30 వేలు యిచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. శుక్రవారం మద్యాహ్నం లంచం డబ్బులు యిచ్చేందుకు బోడుప్పల్ కార్పోరేషన్ కార్యాలయానికి వెళ్లగా ఆఫీసులో వద్దు ఇంటి వద్ద తీసుకుంటానని వెళ్లాడు. కాంట్రాక్టర్ కుమార్ ఏఈ రాజశేఖర్ కు అతని ఇంట్లో లంచం యిస్తుండగా ఏసీబీ రంగారెడ్డి యూనిట్ డీఎస్పీ అనంద్ కుమార్ సిబ్బందితో కలిసి రెడ్ హండెడ్ పట్టుకున్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకుని ఘట్ కేసర్ మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. మున్సిపాలిటీలో అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మేడె సున్నీ కి ఫోన్ ఫే ద్వారా రూ.30 వేలు పంపటంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. తీసుకున్న లంచం డబ్బులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఎవరెవరి పాత్ర ఉంది ఇంకేవరైనా ఉన్నారా అనే అంశంపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. లంచం తీసుకున్న ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఏసీబీ డీఎస్పీ అనంద్ కుమార్ తెలిపారు.

## బోనాలకు సర్వం సిద్ధం...

### ఏర్పాట్లను పరిశీలన



కీసర, మేజర్ న్యూస్:కీసర గ్రామంలో జరుగనున్న బోనాల వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం అవుతున్నాయి. గతేడాది కీసర గ్రామంలో నాభిషిల బొడ్రాయి వేడుకలు వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆషాడంలో జరగాల్సిన బోనాలను బొడ్రాయి వేడుకల్లో భాగంగా ఈ ఆదివారం 27వ తేదీన శ్రీ బంగారు మైసమ్మ ఆలయ కమిటీ ఏర్పాట్లను దెగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. ఇప్పటికే అమ్మవారి అలయంకు పెయింటింగ్ పూర్తికాగా తదుపరి పనులు కొన సాగుతున్నాయి. భక్తులను దృష్టిలో పెట్టుకొని ఆలయం వద్ద ఎన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు తుడుం యాదగిరి తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రాంభిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 25) : రైతులు తము పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి సూచించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్‌సింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఘట్‌కేసర్ రైతు సేవా సహకారం సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డిలతో కలసి ప్రారంభిచంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల చేతులలో మోసపోవద్దని, రైతులకు అనువుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని గుర్తు చేశారు. సన్న రకం, దొడ్డు రకం వడ్లను వేరు వేరుగా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు సెంటర్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకార్యలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎల్.సుగుణ బాయి, వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు బొక్క ప్రభాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రైతులు సుభాష్, అంజయ్య, బాలపెంటయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి

**• 10 మంది అరెస్టు • రూ.67,630 నగదు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 25) : పేకాట శిబిరం పై పోలీసులు దాడిచేసి 10 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రూ.67,630 నగదు, 05 సెల్‌ఫోన్లను పోచారం ఐటీసీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ రాజు వర్మ తెలిపిన వివరాల ప్రకారం పోచారం మున్సిపల్, కొర్రెముల-ప్రతాప్‌సింగారం రోడ్డులో ఉప్పల్‌కు చెందిన నాగార్జున ఫాంహౌస్‌లో శుక్రవారం మధ్యాహ్నం పదిమంది పేకాట రాయుళ్లు పేకాటాడుతున్న విషయం తెలుసుకున్న పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఉప్పల్‌కు చెందిన ప్రభాకర్‌రెడ్డి, నాగార్జున్, ఉప్పల్ డిపోకు చెందిన ప్రవీణ్‌రెడ్డి, బోడుప్పల్‌కు చెందిన రందీప్‌రెడ్డి, రామిరెడ్డి, తిరుపతిరెడ్డి, మేడిపల్లికి చెందిన సుధాకర్‌రెడ్డి, రామిరెడ్డి, సరూర్‌నగర్‌కు చెందిన సత్యనారాయణ, పీర్జాదిగూడకు చెందిన కేవీ రెడ్డిలను అదుపులోకి తీసుకోని వారి వద్ద నుంచి రూ.67,630 నగదుతో పాటు 05 సెల్‌ఫోన్లు, కార్డ్స్-05 సెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాస్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి

**• సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



పూడూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)ః పల్లెలను ప్రగతి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేరవెల్లి గ్రామంలో ఎం ఆర్ ఆర్ నిధులు 1.36 లక్షలతో 2.8 కిలోమీటర్లు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి జిల్లా అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడినాక అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా నిర్మాణాత్మకమైన పనులు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. అభివృద్ధి సంక్షేమంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, డిసిసిబి ప్రధాన కార్యదర్శి పెంటయ్య, మండల పార్టీ అధ్యక్షులు సురేందర్, నాయకులు కాటం రామచంద్రయ్య, సీతారాంరెడ్డి, భాస్కర్, వెంకట దాసు, అంబటి రాజు, చిన్న నారాయణ, నర్సింలు, జిలాని తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్ ప్రభుత్వ భిక్ష కాదు...విద్యార్థుల హక్కు

▶▶ పెండింగ్‌లో ఉన్న 75 వేల కోట్ల స్కాలర్షిప్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి ▶▶ అంకం శ్యామ్ కిరణ్ రాష్ట్ర కార్య సమితి సభ్యులు




బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 25): విద్యార్థులకు స్కాలర్షిప్ బిక్ష కాదని విద్యార్థుల హక్కు అని అంకం శ్యామ్ కిరణ్ రాష్ట్ర కార్య సమితి సభ్యులు అన్నారు. శుక్రవారం దిల్సుఖ్నగర్లో బాలాపూర్ నగరశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బతుకులు మారడం లేదని గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసం చేస్తుందని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి బడ్జెట్ కనీస నిధులు కేటాయించకుండా గతం కంటే తక్కువ అనగా 6.5 శాతం కేటాయించడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అని అన్నారు. ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ హనుమాన్ మాట్లాడుతూ.... పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్న ఈ ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ తీవ్రంగా పరిగణిస్తుందని రాష్ట్రంలో స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్స్ ఇవ్వకుండా ఫీజు రియింబర్స్ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటుందని పేద విద్యార్థులపై ప్రభుత్వం కుట్రలు ఆపి వెంటనే పెండింగ్లో ఉన్న రూ.7500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల విడుదల చేయాలని ఏపీవిపి ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ జోన్ కన్వీనర్ హనుమాన్ చారి, విద్యార్థి నాయకులు రమావతి, అంజి, అరవింద్, శీను, శివమణి, వెంకట, చింటూ, మూడు కాలేజీ విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు దానగుణం అలవర్చుకోవాలి

## –దాతల సహకారం అభినందనీయం –చేవెళ్ల మండల విద్యాధికారి ఎల్. పురన్‌దాస్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25) ః ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతల సహకారం అందించడం అభినందనీయమని చేవెళ్ల మండల విద్యాధికారి ఎల్. పురన్‌దాస్ అన్నారు. మండల పరిధిలో ఎన్కేపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలోని ఎస్‌జీటీ ఉపాధ్యాయురాలు కమల, వారి కుటుంబ సభ్యులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం ఎంతైన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ సహకారంతో పాటు దాతల సహకారం కూడా అవసరమన్నారు. సంపాదించిన దాంట్లో కొంతైనా ఇతరులకు సాయం చేయాలనే ఆలోచన, దాన గుణం కలిగినవారిలో కమల టీచర్ ఒకరని కొనియాడారు. దాతలందిస్తున్న సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఉపాధ్యాయురాలు కమలను స్ఫూర్తిగా తీసుకుని నాలుగురికి



సహాయపడాలని సూచించారు. అనంతరం కమల టీచర్ దంపతులను శాలువాతో సత్కారించి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండీ మునీర్, ఉపాధ్యాయులు వెంకటయ్య, ఆశ్విని, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఎంపికైన భవిష్య స్కూల్ విద్యార్థులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు భవిష్య హై స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ కర్రస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. 68వ ఎస్ జిటీ రంగారెడ్డి జిల్లా ఇంటర్నల్ లెవెల్ లో నిర్వహించిన పోటీలలో జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ భవిష్య హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని, ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం రావడం జరిగిందని అన్నారు. ఖోఖో పోటీలలో 7 తరగతి ప్రణీత,9వ తరగతి శివ,చరణ్ ఎంపికైనట్లు, కబడ్డీ పోటీ జిల్లా స్థాయిలో 10వ తరగతి మహాలక్ష్మి, రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో 9వ తరగతి ప్రవళిక ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా,రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన భవిష్య స్కూల్ విద్యార్థిని, విద్యార్థులను స్కూల్ కర్రస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి అభినందించి,ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శిల్ప మేడం, పిటి సార్ దేవేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మృతునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



ఆమనగల్లుమేజర్ న్యూస్ (అక్టోబర్ 25) ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన జంతుక జంగయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మృతునికి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు.జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, నాయకులు మెకానిక్ బాబా, సురేందర్ రెడ్డి, రవీందర్, రమేష్, ఫిరోజ్, కొండల్, ఖాదర్ పాల్గొన్నారు.

# చలో తుక్కుగూడ ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలి



## ఎమ్ఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ

కొందుర్గు, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 25 ) : చలో తుక్కుగూడధర్మయుద్ధ మహసభను విజయవంతం చేయాలని ఎమ్ఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఇనెల 29నజరిగే మాదిగల దర్మయుద్ధ మహసభ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా ఎమ్మార్పిస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ హాజరవుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మదిగల సమస్యల పరిష్కరం కోసం, రిజర్వేషన్లు పలు డిమాండ్లపై కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా పోరాడి ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గోని కార్యక్రమాన్నివిజయవంతంచేద్దాం అని తెలపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ సీనియర్ నాయకులు ఎమ్‌కేపల్లి సుదర్శన్ మాదిగ, గుర్ల శేఖర్, బాగాళ్ళ కుమార్, పామిడి రాకేష్, బాగాళ్ళ రమేష్, తదితరులు పాల్గోన్నారు.

## డి.ఈ. రమేష్ చంద్రను కలిసిన బిఆర్ఎస్ నాయకులు




మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 25)ఃమణికొండ మున్సిపల్‌లోని నూతనంగా భాద్యతలు చేపట్టిన ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ డి.ఈ రమేష్ చంద్రను మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్‌లోని పంచవటి కాలనీ, తనాషనగర్, హుడా కాలనీ, ఖిజ్రా కాలనీ, కెపిఆర్ నగర్ కాలనీ, నెక్నాంపూర్ పరిధిలోని బాబు హిల్స్‌లో త్రీ ఫేస్ సప్లై, వెంకటేశ్వర కాలనీలో 11కేవి లైన్, పోల్స్ రిప్లేస్ వంటి విషయాలపై వివ రంగా తెలిపారు. ఈ సందర్భంగా డి.ఈ వెంటనే ఏ.ఈకి పోన్‌చేసి వినతి పత్రంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రికరించి ఎప్పటికప్పుడు తెలపాలని కొరారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్, ఆలస్యంనవీన్‌కుమార్, రూపారెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందెలక్ష్మణ్‌రావు, రాజేంద్రప్రసాద్, గ్టుమిది నరేందర్, విఠల్, సంగం శ్రీకాంత్, కిరన్, శ్రీధర్, టైగర్ రేఖ, అశ్వక్ పాల్గొన్నారు.

## 12వ డివిజన్‌లో సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 25): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ మహమ్మద్ మసీదు సమీపంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి . ఈ . ఈ. జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు యాతం పవన్ కుమార్, సుక్కు శివకుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన హేమలతరాజుగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు25): పలు అభివృద్ధి పనులకు ఛైర్ పర్సన్ బరిగెల హేమలతరాజుగౌడ్ శ్రీకారం చుట్టారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాల్టీ రావిరాల నాలుగో వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు 20 లక్షలు సిసి రోడ్ 10 లక్షల రూపాయాలతో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమలతరాజుగౌడ్ మాట్లాడుతూ.... మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్‌గౌడ్, అనిత జయరాజ్, మౌనిక మహేందర్ నాయకులు వెంకటేష్ గౌడ్ కాలనీ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తపై అవగాహన




గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):తడి పొడి చెత్త ను వేరుచేసి వాటి వలన ఉపయోగాలు పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిన నార్సింగ్ మున్సిపల్ అధి కారులు. శుక్రవారం నార్సింగ్ మున్సిపల్ పరిధి లోని వట్టి నాగుల పల్లిలో గల డంపింగ్ యార్డ్ ను నగర శివారులోని 8 మున్సిపాలిటీల కమిషనర్, అధికారులు పాల్గొన్నారు. అనంతరం వారికి శానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం తడి పొడి చెత్తను వేరు చేసే పద్ధతిని వివరించారు. వేరు చేసిన చెత్తతో గల ఉపయోగాలను తెలియజేశారు. ఈ సందర్భంగా శానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం మాట్లాడుతూ. మున్సిపల్ శాఖ డైరెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు వివిధ మున్సిపాలిటీల కమిషనర్లకు అధికారులకు తడి పొడి చెత్తతో వచ్చే లాభాలపై వాటి వినియోగంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు తడి పొడి చెత్తను ఎలా వేరు చేయాలి వాటిని ఎలా ఉపయోగించుకోవాలి అనే పద్ధతిని వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం కమిషనర్ నాగమణి,వెంకట్ గోపాల్, ఫిర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ , మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ వద్దంటూ రైతుల ఆందోళన

- రోటిబండతండాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని నిర్బంధించిన రైతులు
- ఉద్రిక్తతకు దారి తీసిన పరిస్థితి..సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు
- రైతులతో మాట్లాడిన జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్





రోటిబండతండా పంచాయతీ ముందు గుమిగూడిన రైతులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబరు 25): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలంలో ఫార్మాసిటీ వద్దంటూ రైతులు ఆందోళన నిర్వహించారు. దుద్యాల, లగచర్ల, పోలెపల్లి గ్రామాల్లో ఫార్మా కంపెనీల ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయాన్ని సేకరించేందుకు శుక్రవారం ఆయా గ్రామాల రైతులతో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ సమావేశం నిర్వహించేందుకు లగచర్ల గ్రామానికి వస్తున్నారనే సమాచారంతో ఆయా గ్రామాల రైతులు అక్కడికి చేరుకున్నారు. కాంగ్రెస్ దుద్యాల మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్ సమావేశానికి వెళ్లేందుకు హైదరాబాద్ నుంచి స్వగ్రామం లగచర్లకు బయలుదేరగా రోటిబండ తండా దగ్గర పోలీసులు ఇంటలిజెన్స్ సమాచారంతో లగచర్లకు వెళ్లరాదని సూచించినా ఆవుటి శేఖర్ తనకేం సంబంధం అంటూ లగచర్లకు వెళ్లే ప్రయత్నం చేశారు. పోలీసులు మార్గమధ్యలో రోటి బండ తండా దగ్గర ఆవుటి శేఖర్ కారును తనిఖీ చేసేందుకు ఆపారు. గమనించిన తండావాసులు ఆయన దగ్గరికి చేరుకోగా కారు దిగి ఆయన తండావాసులతో మాట్లాడుతుండగా కొందరూ మహిళలు ఆయనను పంచాయతీ కార్యాలయానికి తీసుకెళ్లి దాచి పెట్టారు. ఈ క్రమంలో పులిచర్ల కుంట, రోటిబండతండా, పోలెపల్లి, హకీంపేట్ గ్రామాల భూ నిర్వాసితులు అక్కడికి చేరుకొని ఆవుటి శేఖర్‌పై దాడి చేసేందుకు యత్నించారు. దీంతో పోలీసులు వారిని సముదాయించేందుకు యత్నించగా పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. కొందరూ యువకులు రాళ్లను పంచాయతీ కార్యాలయంపై ఉన్న రేకుల షెడ్డుపై విసిరారు. పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. పరిగి డీఎస్పీ



ఆందోళనకారులను చెదరగొడుతున్న పోలీసులు

కరుణాసాగర్‌రెడ్డి, కొడంగల్ సీ శ్రీధర్‌రెడ్డి, ఎస్సైలు అబ్దుల్ రవూఫ్, శంకర్‌లు రైతులను సముదాయించేందుకు యత్నించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ రైతులతో మాట్లాడి సమస్య సద్దుమణిగేందుకు ప్రయత్నించారు. ఈ సంఘటనలో డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డితో పాటు ఓ మహిళా కానిస్టేబుల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అదనపు కలెక్టర్ , జిల్లా ఎస్పీ అక్కడికి చేరుకొని ప్రత్యేక పోలీసు బలగాతో ఆందోళనకారులను చెదరగొట్టి రైతుల నిర్బంధంలో ఉన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేఖర్‌ను ఎస్పీ కార్యాలయానికి తరలించారు. ఈ సంఘటనతో భూ సేకరణ సమావేశం రద్దు అయింది. ఆవుటి శేఖర్‌ను పోలీసులు రోటిబండ తండా నుంచి జిల్లా ఎస్పీ కార్యాలయానికి తరలించగా వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్, ఎన్.ప్రశాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, రాంచంద్రారెడ్డి, మల్లికార్జున్, దేశ్యనాయక్ తదితరులు పరామర్శించారు.



రైతులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కే.నారాయనరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

# రక్తదానం ప్రాణదానంతో సమానం...

- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి
- జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం



రక్తదానం చేసిన వారికి ప్రశాంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 25):రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం జిల్లా శిక్షణ కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన కార్యక్రమంలో పోలీసులతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన యువకులు,శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్‌లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పోలీస్ అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం సంఘ విద్రోహశక్తులచే పోరాడి ప్రాణత్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను వెలకట్టలేనివని కొనియాడారు. అమరుల త్యాగ ఫలంగానే ఈరోజు దేశం, రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు. రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో ,ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారతారు అన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దన్నారు. అనంతరం రక్తదానం చేసిన పోలీసులను, యువకులను, విద్యార్థులను ఆయన అభినందించారు.ఈ రక్తదాన శిభిరం ద్వారా రెడ్ క్రాస్ సోసైటికి 83 మంది 83 యూనిట్ల రక్తన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,డిసిటి ప్రిన్సిపల్ పివి.మురళీధర్, వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి,ఏఆర్ డిఎస్‌పి వీరేశ్, ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, రెడ్ క్రాస్ సొసైటీ నుండి జిల్లా చైర్మెన్ సాయి చౌదరి, వైస్ చైర్మెన్ డా.సత్యనారాయణ గౌడ్, ట్రెజరీయర్ జిడి నాయుడు మరియు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు,యువకులు,విద్యార్థులు, పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది,శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం

బొంరాస్‌పేట్, అక్టోబరు 25 (మేజర్‌న్యూస్):
వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డిని మాజీ వైస్ ఎంపీపీ దేశ్యనాయక్ కుటుంబ సభ్యులు సన్మానించారు. శుక్రవారం ఆయనను శాలువాలతో సన్మానించారు. మున్ముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జయక్రిష్ణ, శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు కిష్టప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం, జర్నలిస్టు అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ తదితరులు

## నాగారం పాండు గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



పాండు గౌడ్‌కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మహేందర్ రెడ్డి

యాలాల్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 25): మండల కేంద్రంనికి చెందిన పాండు గౌడ్ మాతృ మూర్తి కీ.శే.నాగారం బచ్చమ్మ అనారోగ్యం తో ఇటీవల కాలంలో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి నాగారం బచ్చమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాగారం పాండు గౌడ్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి కుటుంబ సభ్యులు అందరూ మనోధైర్యంగా ఉండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్ణం పురుషోత్తం రావు,యాలాల్ మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అగ్గనూర్ భీమప్ప,మాజీ సర్పంచ్ చెన్నారం శివకుమార్, గురాల సుధాకర్ రెడ్డి,విశ్వనాథ్ పూర్ మాజీ సర్పంచ్ బస్వరాజ్,యువ నాయకులు బిర్కెట్ రఘు,సంకేత్ సిద్ధూ పంతులు ఆనంద్ గౌడ్ కాంతు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు తదితరులు ఉన్నారు.

### గ్రామాల్లో ప్రజలకు తాగునీరు సరఫరా చేసే
## ట్యాంకులను శుభ్రంగా ఉంచాలి

- డీఎల్‌పిఓ శంకర్ నాయక్
- వాటర్‌మెన్‌లకు శిక్షణ




వాటర్‌మెన్‌ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎల్‌పిఓ శంకర్ నాయక్.

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 25):గ్రామంలో ప్రజలకు సరఫరా చేసే తాగు నీటికి సంబంధించిన ఓహెచ్‌ఆర్‌ఎస్ ట్యాంకులను శుభ్రంగా ఉంచాలని డీఎల్‌పిఓ శంకర్ నాయక్ సూచించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యా లయంలో ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ప్రణీత్ ఆధ్వర్యంలో 33 గ్రామాల మిషన్ భగిరథ వాటర్‌మెన్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ....మిషన్ భగిరథతో ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తున్నామన్నారు. గ్రామస్తులకు తాగునీరు అందించడంలో వాటర్‌మెన్‌లే కీలకమన్నారు.ట్యాంకులను శుభ్రం చేసి తగిన మోతాదులో బ్లీచింగ్ పౌడర్ కలపాలని సూచించారు. మొదటి రోజు బోరు మోటర్ల మరమ్మత్తులపై అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ... మిషన్ భగిరథ నీటిపై ప్రజాల్లో అపోహాలు తొలగించాలన్నా రు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రీడ్ ఏఈ ప్రతిభ,ఎంపీఓ ఆనందావు, ఆయా గ్రామాల వాటర్‌మెన్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన ఏఎన్ఎం

బొంరాస్‌పేట్, అక్టోబరు (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని టేకులగడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఏఎన్ఎం, ఆశా వర్కర్ ప్రియాంక ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. విద్యార్థులు రోగాల బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఏవైనా అనారోగ్య సమస్యలు ఉంటే పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గౌరారం గోపాల్, ఏజెన్సీ వర్కర్ జెమిని బాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య నిర్మిస్తున్న షెడ్ నోటీసులతో చేతులెత్తేసిన మున్సిపల్ అధికారులు

▶▶ మున్సిపాలిటీ లో అక్రమ నిర్మాణాలపై చర్యలు మరిచిన అధికార యంత్రాంగం ▶▶ కోహెడలో అనుమతులు లేకుండా భారీ షెడ్ ను నిర్మిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం ▶▶ చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్, హెచ్ఎండిఏ అధికార యంత్రాంగం, ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(అక్టోబర్ 25) :అక్రమ నిర్మాణాలకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ అడ్డగా మారింది.మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఆలన పాలన కరవడంతో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి.మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ గ్రామంలోని రెండవ వార్డు లో శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం నూతనంగా నిర్మించిన కళాశాల భవనం పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్డును నిర్మిస్తున్నారు.గతంలో ఈ షెడ్ కు టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చి కూల్చివేతలు కూడా చేపట్టారు. ఒకవైపు విద్యార్థుల నుంచి భారీ ఎత్తులో ఫీజులను వసూలు చేస్తూ కూడా అనుమతులు లేకుండా భారీ షెడ్ ను నిర్మించడం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. నిర్మాణదారులు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. కమర్షియల్ షెడ్ నిర్మాణాలకు హెచ్ఎండిఏ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. హెచ్ఎండిఏ అనుమతులు పొందడానికి లక్షల రూపాయలు చెల్లించాల్సి వస్తుందనే నెపంతో షెడ్ నిర్మాణదారులు డబ్బులు మిగిల్చుకోవడానికి మున్సిపల్ అధికారులను మేనేజ్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఎన్ని ఫిర్యాదులు అందిన తూ...తూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నచితక నిర్మాణాలపై కూల్చివేతలు చేపట్టే అధికారులు ఈ భారీ నిర్మాణం పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం..

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న మున్సిపల్ అధికారులు, హెచ్ఎండి అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నిర్మాణాదారులు ఇచ్చే ముడుపులకు ఆశపడి అక్రమ నిర్మాణాలపై అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదనీ పలువురు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం సరైన రీతిలో పనిచేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.



# మహాధర్నాలో పాల్గొన్న చేవెళ్ల బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్న్యూస్ (అక్టోబర్ 25) ఃమూసీ బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని ధర్నాచౌక్ వద్ద శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్‌తో కలిసి చేవెళ్ల బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి మాట్లాడుతూ.... మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉండి న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాడుతుందన్నారు. మూసీని ప్రక్షాళన చేస్తామని చెప్తుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మూసీలోకి వస్తున్న డ్రైనేజీ వాటర్‌ను ఎక్కడకు పంపిస్తారని, వరదలనుంచి ఎంత నీరు వస్తుందో తెలుసా.... అని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నాలో పాల్గొన్న వారిలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రాసేనారెడ్డి, సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, నాయకులు జయసింహా, త్రినేత్ర, శ్రీతం, ఆనంద్, సందీప్ తదితరులు ఉన్నారు.

# పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

★ మండల పశు వైద్యాధికారి డా..సుధారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25) : పశువులకు గాలికుంటు నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని మండల పశు వైద్యాధికారి డా..సుధారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా డా..సుధారెడ్డి మాట్లాడుతూ పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గాలికుంటు వ్యాధి లక్షణాలు కలిగిన పశువులను మందల నుంచి వేరు చేయాలి. లేని పక్షంలో మందలో ఉన్న అన్ని పశువులకు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రాంచందర్, శ్రీశైలం, వంశీ , రైతు అనిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సియోల్ నుంచి తిరిగొచ్చిన మంత్రుల బృందంకు ఘనస్వాగతం



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25) : మూసి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి మంచి జీవితాన్ని అందించాలనే లక్ష్యంతో తెలంగాణ మంత్రుల బృందం దక్షిణ కొరియాలో పర్యటించారు. దక్షిణ కొరియాలో మురికి కూపాల్లో నివసిస్తున్న ప్రజలకు మంచి పరిజ్ఞానంతో ఏ విధంగా మురికి కృపాలను పరిశుభ్రంగా మార్చారో తెలుసుకునేందుకు వెళ్లారు. మంత్రుల బృందం దక్షిణ కొరియా పర్యటన ముగించుకుని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, హైదరాబాద్ మేయర్ లకు ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు....

హైదరాబాద్ మూసి పరివాహక ప్రాంత మురికి కుంపటిలో నలిగిపోతున్న కొంతమంది జీవితాల్లో వెలుగు నింపేందుకు సౌత్ కొరియా లో పర్యటించామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏ విధంగా మురికి నీటిని శుభ్రం చేసి ప్రజలకు అందిస్తున్నారో తెలుసుకునేందుకు తెలంగాణ మంత్రుల బృందం వెళ్లిందని అయిన అన్నారు. సౌత్ కొరియాలో ఒకప్పుడు మురికి కుంపట్లో జీవనం సాగించేవారు కానీ ఇప్పుడు అక్కడ ప్రజలు మంచి పరిశుభ్రమైన నీటిని త్రాగుతున్నారని అన్నారు. అక్కడున్న అధికారులను సహచరులను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఆగస్టు నెలలో తెలంగాణ ముఖ్యమంత్రి సౌత్ కొరియా పర్యటించిన అనంతరం హైదరాబాద్ మూసి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు మంచి జీవితాన్ని అందించాలని లక్ష్యంతో తమను సౌత్ కొరియా వెళ్లి అక్కడ ఏ విధంగా మురికి నీటిని పరిశుభ్రంగా మార్చారో తెలుసుకొని హైదరాబాద్ లో కూడా అదే విధంగా ఉండేల చూడాలని తెలిపారు. సౌత్ కొరియాలో స్పోర్ట్స్ సిటీ, స్పాట్స్ సిటీ లతో పాటు వేస్ట్ మేనేజ్మెంట్ ఇతర సముదాయాలను పరిశీలించడం జరిగిందని అన్నారు. సౌత్ కొరియాలో ఉన్న అత్యాధునిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ మూసి పరివాహక ప్రాంతాలలో ఇంప్లిమెంటేషన్ చేయొచ్చని తెలుసుకున్నామన్నారు. మేము తెలుసుకున్న పరిజ్ఞానాన్ని రెండు రోజుల్లో తెలంగాణ ముఖ్యమంత్రికి వివరించి ఇంద్రమ్మ రాజ్యంలో మురికి కూపాల్లో నివసిస్తున్న నిర్వాసితులకు మంచి రోజులు తెప్పిస్తామని అన్నారు. మంత్రులకు స్వాగతం పలికిన వారిలో శంషాబాద్ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ సంజయ్ యాదవ్ మహమ్మద్ నజీరుద్దీన్ గుంటి ప్రవీణ్ కుమార్ జిపి పల్సర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# సదర్‌ను విజయవంతం చేయండి

కాంగ్రెస్ నాయకులు దంగు శ్రీనివాస్ యాదవ్




ఫరూఖ్‌నగర్, మేజర్న్యూస్ (అక్టోబరు 25) : ఈనెల 27న టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎన్టీర్ స్టేడియంలో నిర్వహించే సదర్ వేడుకకు యాదవ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంగు శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున యాదవ సంఘం ఆధ్వర్యంలో తరలివెళ్లేందుకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. సదర్ వేడుక సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో యాదవ సంఘం సభ్యులంతా సమావేశమై దున్నపోతు ప్రదర్శనను చేయడంతో పాటు హైదరాబాద్‌కు తరలివెళ్లే ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మల్లేష్ యాదవ్, నడికూడ రఘునాథ్ యాదవ్, కౌన్సిలర్ నడికూడ సరిత యాదగిరి యాదవ్, నక్క బాల్‌రాజ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, బాలమోని మల్లేష్ యాదవ్, బీజేపీ రవి యాదవ్, చీపిరి శివరాములు యాదవ్, శ్రీశైలం యాదవ్, అనిల్ యాదవ్, లింగం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పట్నం ప్రజలు ఉలిక్కి పడ్డ దినం, కామ్రేడ్ పాషా, నరహరి ప్రజలకు దూరమైన దుర్దినం

## - యాచారం మండల సిపిఎం కమిటీ సభ్యులు జగన్

యాచారం మేజర్ న్యూస్, (అక్టోబర్ 25): భూమి,భుక్తి, విముక్తి పోరాటాలతో పోరు మందారాలై,ఎర్ర జెండా పట్టి, ఇబ్రహీంపట్నం పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి, భూస్వాములను ఎదురించి, పేదలకు భూమి పంచి ఇచ్చి, భూస్వాముల కుట్రకు రక్తటేరుపు మడుగుల్లో మరణాన్ని ముద్దడి అసువులు బాసిన కామ్రేడ్లు మహబూబ్ పాషా, నరహరిలు అని, యాచారం సిపిఎం మండల కమిటీ సభ్యులు కావలి జగన్ అన్నారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కావలి జగన్ మాట్లాడుతూ...నేడు కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరి 35 వర్థంతి అని గుర్తు చేశారు. మండల ప్రజలు అందరు వారికి నివాళ్లు అర్పించాలని ఈ సందర్భంగా కోరారు. పేద ప్రజలకోసం పోరాడి అత్యంత దారుణంగా హత్య కు గురైన అక్టోబర్ 26, 1989 ని దుర్దినంగా,పట్నం ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డ రోజుగా,నెత్తుటి కన్నీరు కార్చిన రోజుగా పేద ప్రజల ఆశలు కోల్పోయిన దినంగా అభివర్ణించారు. దున్నే వాడిదే భూమి, శ్రామికులే హక్కు దారులు, చెమట చిందని వాడికి ఎందుకు భూములు అని ప్రశ్నించి,రైతు కూలీలను ఏకం చేసి, పేద ప్రజలకు ఎన్నో భూములు పంచి, ప్రజలకు అండగా మహబూబ్ పాషా, నరహరి నిలిచారాని తెలిపారు. శ్రామికులకు హక్కులొస్తే, తాము శ్రమపడాల్సి వస్తుంది అనుకున్న దురహంతక భూస్వాములు, కుట్ర తో కాపు కాచి కామ్రేడ్లను అత్యంత దారుణంగా హతమార్చారని అన్నారు., వారు లేకపోయినా వారు చూపిన బాట లో వారి ఆశయ సాధనలో ఎర్రటి జెండా ను భుజన మోస్తూ ప్రజల సమస్యలపై పోరాడుతామని తెలిపారు.



# గిరిజనులను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్

● గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)ః గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పరిగి నియోజకవర్గ పరిధిలోనే అత్యధిక గిరిజన జనాభా కలిగిన కుల్కచర్ల మండలంలో గిరిజన నాయకులను మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వకపోవడం బాధాకరమని ఎస్టీల పైన కాంగ్రెస్ పార్టీ చిన్నచూపు చూస్తోందని, రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఇతరేతర మంత్రిగా కూడా ఇప్పటివరకు నియమించకపోవడం బాధాకరమని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పగ్గం కట్టిన గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ మంచి బుద్ధి చెప్పిందని మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గిరిజనులకు ఓటు బ్యాంకు కొరకే వాడుకుంటున్నారని ఆయన వాపోయారు. జండా మోయడానికి గిరిజనులు ఉపయోగపడతారు కానీ పదవులు అనుభవించడానికి కాదు అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. గిరిజనులు అంటే ఒక కార్యకర్తగా మాత్రమే ఉండాలి కానీ అధికారాన్ని ఆశించవద్దని మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలియజేస్తుందని ఇప్పటికైనా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న గిరిజన కార్యకర్తలు మేలుకోవాలని రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గిరిజనులకు మంత్రి పదవి కేటాయించాలని మండల స్థాయి వరకు అధికార పదవులను ఇవ్వాలని లేనియెడల రాష్ట్రమంతటా పెద్ద ఎత్తున ఆందోళనలు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ హెచ్చరించారు.

# నేడు చలో పిలాయిపల్లిని విజయవంతం చేద్దాం

● రైతులు,కులవృత్తుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం ● మూసి నది పరివాహక రైతాంగాన్ని కాపాడుకుందాంః తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ నది పరివాహక ప్రాంత రైతుల సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసినది పునరుజ్జీవన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ...ఒకప్పుడు మన ప్రాంతంలో వేలాది ఎకరాలకు సాగు నీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించిన మూసి నదిని మళ్లీ పునరుజ్జీవనం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న దృఢ సంకల్పం నేరవేరాలని అన్నారు.ఈ ప్రాంత ప్రజలకు మురికి మూసి నుండి స్వచ్ఛమైన మూసి నది రావాలని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గ ప్రజా చైతన్య యాత్రకు రండి తరలి రండీ అంటూ పిలుపు నిచ్చారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి రైతులు,కులవృత్తుల వారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు,కార్పొరేషన్ల, మునిసిపాలిటీలు అధ్యక్ష కార్యదర్శులు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ యాత్ర ఎదులాబాద్ నుండి ఉదయం: 11:00 గంటలకు ప్రారంభం మౌతుందని తెలిపారు.

# కీసర 108 అంబులెన్స్‌ను ఆకస్మిక తనిఖీ

● 108 సేవలు అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాలి ● మేడ్చల్ ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్



కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)ః అత్యవసర పరిస్థితులలో ఉన్న క్షతగాత్రలకు తక్కువ సమయంలో 108 సేవలు అందుబాటులో ఉండాలని మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ అన్నారు.మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న కీసర 108 అంబులెన్స్ వాహనాన్ని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ జాన్ షాహిద్ అకస్మిక తనిఖీ చేసారు. అంబులెన్స్ లో ఉన్న రికార్డ్స్ పరిశీలించి, కీసర మండల ప్రజలకు అందుతున్న అత్యవసర సేవల గురించి సిబ్బందిని ఆరా తీశారు, అంబులెన్స్ లో ఉన్న వైద్య పరికరాలను పరిశీలించి వాటి పనితీరును ఈ.ఏం.టి రవిని అడిగి తెలుసుకున్నారు, ఎమర్జెన్సీ మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని సిబ్బందిని అడిగి తెలుసుకొని, మందుల స్టాక్ రికార్డ్స్ ను పరిశీలించారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలకు అంబులెన్స్ సేవలు సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని కీసర 108 సిబ్బందికి సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రలకు తక్కువ సమయంలో అంబులెన్స్ అందుబాటులో ఉండాలి అని సిబ్బందికి సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రజలకు వైద్యం చేయడానికి అవసరమైన అన్ని రకాల వైద్య పరికరాలు, ఎమర్జెన్సీ మందులు అంబులెన్స్ లో అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కీసర 108 సిబ్బంది ఈ ఎం టీ చిత్రం రవి, పైలట్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుదాం...

● స్థానిక సంస్థల ఎన్నిలకు సభ్యత్వ నమోదు కీలకం
● ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు, గౌతాపూర్ మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి
● గౌతాపూర్‌లో బిజెపి సభ్యత్వ నమోదు

తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 25):స్థానిక సంస్థల ఎన్నిలకు సభ్యత్వ నమోదు కీలకమని, ప్రతి పోలింగ్ బూత్‌లో సభ్యత్వ నమోదు లక్ష్యాలు పూర్తిచేయాలని, పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు, గౌతపూర్ మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి అలియస్ సాయి రెడ్డి సూచించారు. శుక్రవారం తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిజెపి వికారాబాద్ జిల్లా నాయకులు,తాండూరు మండల పార్టీ, డివిజన్ పార్టీ బిజెపి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు ప్రక్రియ ఎంతో దోహదపడుతోందని అన్నారు.ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లి అన్ని వర్గాల నుంచి సభ్యత్వాలు స్వీకరించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ బూత్‌లో సభ్యత్వ నమోదు లక్ష్యాలను వివరించి, పార్టీ శ్రేణులు పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు అంశంపై నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రాబోయే స్థానిక సమన్య ఎన్నికలలో బిజెపి పార్టీ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జిల్లా బీసీ మోర్చా అధ్యక్షులు బోపి శ్రీహరి, సాయిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాంతి కుమార్, ప్రభు శంకర్, మల్లికార్జున్, శ్రీకాంత్, సాయిలు, భద్రేశ్వర్ బంటారం, శ్రీకాంత్ రెడ్డి శ్రీశైలం జన్య లక్ష్మప్ప, నరేష్, రాస్నం వెంకటరెడ్డి గ్రామ యువకులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు చేస్తున్న బీజేపీ నాయకులు.

# కరణ్ కోట్ పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మొబైల్ ఫోన్ల వాడకంపై వ్యాసరచన పోటీలు




.పరీక్ష రాస్తున్న విద్యార్థులు.

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(అక్టోబర్ 25):భరతజాతి రక్షణలో ప్రాణాలర్పి ంచిన పోలీసు అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని స్మరించుకుంటూ వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తాండూ రు మండల పరిధిలోని జినుగుర్తి గేటు సమీపంలో మోడల్ హైస్కూల్లో కరణ్‌కోట్ పోలీస్ ఆధ్వర్యంలో మొబైల్ ఫోన్ వినియోగంపై మోడల్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా పోలీస్ వారు మాట్లాడుతూ.....విద్యార్థులు ఫోను ద్వారా చెడు వ్యసనా లకు బానిసలు కాకుండా ఫోను ద్వారా కావలసిన మంచిని ఆస్వాదించాలని, దీని ద్వారా విద్యార్థులు వారికి కావలసిన నైపుణ్యాన్ని, కొత్త కొత్త విషయాలను తెలుసుకునేందుకు ఉపయోగించుకోలే తప్ప చెడుకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.అంతేకాకుండా మహిళలకు రక్షణ కోసం ఈ ఫోన్ ద్వారా 100కు డయల్ చేసి ర్యాగింగ్ లకు పాల్పడుతున్న వారి యొక్క వివరాలను తెలియప రిస్తే ఏంటనే పోలీసులు వచ్చి వారికి న్యాయం చేకూరేలా చర్యలు చేపడతా మని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం



లబ్ధిదారులకు సబ్సిడీ పత్రాలను అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)ః ఇంటింటికి ప్రభుత్వ పథకా లు అందిస్తామని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చాపలగూడెం గ్రామంలో మహా లక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ గ్యాస్ పథకం లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలను అర్హులకు అందింస్తామన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన పత్రాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు ఎవరు కూడా అపోహలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు జంగయ్య, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

● పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్




బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రాఘవేందర్ గౌడ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)ః నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో బిజారం సాయమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చిపిరి రాములు, తిరుపతయ్య, హనుమంతు, చిన్నఎల్లయ్య, వెంకటయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

● వైద్యులు దేవుళ్లతో సమానం

● ప్రభుత్వ చీఫ్ విప్ డా.పట్నం మహేందర్‌రెడ్డి



బహుమతులు అందజేస్తున్న డా.పట్నం మహేందర్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25) ఃవృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని గొప్ప వైద్యులుగా ఎదిగి పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డా.పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆసుపత్రిలో శుక్రవారం మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థుల ఒరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ డా.పట్నం మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. అకాడమిక్‌లో ప్రతిభ చాటిన మొదటి మూడు స్థానాల విద్యార్థులకు బహుమతులు, నగదు రూ.75వేలు, రూ.50వేలు, రూ.25వేలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైద్యం ఎంతో పవిత్రమైనదని, వైద్యులు దేవుళ్లలతో సమానమన్నారు. ప్రపంచానికి వైద్యం, విద్యను అందించిన ఘనత ప్రాచీన భారతదేశానిదేనని, ధన్వంతరిలాంటి ఎంతోమంది ప్రాచీన వైద్యులు ప్రపంచానికి వైద్య విషయాలను చాటారన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని గొప్ప వైద్యులుగా ఎదిగి తల్లిదండ్రుల కలలు సహకారం చేయాలన్నారు. పేదలకు బాధ్యతగా వైద్యాన్ని నిస్వార్థంగా అందించాలన్నారు. విద్యార్థులు బాగా చదివి కళాశాలకు. రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా,వైద్య అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ చైర్మెన్ వరదరెడ్డి, డీన్ పీ.వీ సత్యనారాయణ, ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ జోయారాణి, వైద్యులు మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థులు

# మా ఫ్లాట్స్ హద్దులు గుర్తించండి

● మా ఫ్లాట్స్ హద్దులు చెరిపిన వారిపై చర్యలు తీసుకోండి



కలెక్టర్ ముందు బాధితులు.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25)ః వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలం ఎన్కపల్లి గ్రామంలో తాము కొనుగోలు చేసిన ఫ్లాట్స్‌కు హద్దులు చూపించాలని పలువురు కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం పిర్యాదు చేశారు. ఎన్కపల్లి గ్రామంలోని 86 సర్వే నంబర్ లో 6 ఎకరాల మూడు గుంటలు ఉంటుందని, ఈ సర్వే నంబర్ లో ఫ్లాట్లు చేసి 2016లో అమ్మారని దానిని తాము కొనుగోలు చేశామని అన్నారు. ప్రస్తుతం ఆ ఫ్లాట్స్ చూడగా గుర్తుతెలియని వ్యక్తులు హద్దులను చేర్పి వేసి ఫ్లాట్స్ ప్రదేశం చుట్టూ కాంఫౌండ్ వాల్ కట్టారని అన్నారు.దీనిని రక్షించి తమకు హద్దులు పాతి ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

# అరాచక శక్తులను ఉపేక్షించం : షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి

## ఫరూఖ్‌నగర్‌లో పోలీసుల నాకాబంధీ



మీడియాతో మాట్లాడుతున్న ఏసీపీ రంగస్వామి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 25) : అరాచక శక్తులను ఉపేక్షించబోమని షాద్‌నగర్ ఏసీపీ ఎన్.సి.హెచ్. రంగస్వామి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం షాద్‌నగర్ పట్టణంలోని ఫరూఖ్‌నగర్, రైతు కాలనీ పరిసర ప్రాంతాలలో నాకాబంధీ నిర్వహించారు. పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో మొత్తం ఐదు మంది సీలు, 60 మంది పోలీసు సిబ్బందితో ఆయా ప్రాంతాల్లో పోలీసులు జల్లెడ పట్టారు. కిరాణషాపుల్లో గుట్కా విక్రయాలు, మద్యం అమ్మకాలు, మత్తు పదార్థాలు, అదేవిధంగా వాహన తనిఖీలు, ప్రార్థనా మందిరాల పరిశీలన, అనుమానాస్పద వ్యక్తుల సంచారం, తదితర తనిఖీలను పోలీసులు చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ రంగస్వామి మీడియాతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, శంషాబాద్ డీసీపీ రాజేష్‌ల ఆదేశాల మేరకు ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు పోలీసులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయాలు, బెల్టు షాపులు, నిషేధిత గుట్కా, దొంగ వాహనాలు, తదితర అంశాలను తనిఖీల్లో చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రార్థనా మందిరాలైన దేవాలయాలు, మజీదులు, చర్చ్‌లు ఉంటే వారి పరిస్థితులను గమనిస్తున్నట్లు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై పోలీసుల నిఘా ఉంటుందని ఏసీపీ తెలిపారు. ఇదిలా ఉండగా రాత్రి పొద్దుపోయే వరకు తనిఖీలు చేపట్టారు. పట్టణ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ ముమ్మరంగా వాహనాల తనిఖీలతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

# గుండోజీ రాఘవాచారికి ఘన నివాళ్లు



రఘునందన్ చారి తండ్రి రాఘవాచారి దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా రెడ్డి.

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 25): బాలాపూర్ మాజీ సర్పంచ్ బడంగ్పేట్ కో ఆప్షన్ సభ్యులు రఘునందన్ చారి తండ్రి రాఘవాచారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యుడు గుండోజి రఘునందన్ చారి తండ్రి స్వర్గీయ కీర్తిశేషులు రాఘవాచారి దశదినకర్మ బాలాపూర్ గ్రామంలోని వైబిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ కార్యక్రమంలో వంగేటి లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, చిగిరింత శ్రీరామ్ రెడ్డి, తిమ్మిని గిరీష్, అభిమానులు యువకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

# అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం అందరం అండగా ఉందాం...

● జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ● అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీ – 3కె రన్ ఏర్పాటు




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(అక్టోబర్ 25)ఃఅమరవీరుల కుటుంబ సభ్యులకు మనం అందరం అండగా ఉందామని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి ఆద్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని అనంతగిరి చెక్ పోస్ట్ పాయింట్ నుండి హరిత రిసోర్ట్స్ వరకు సైకిల్ ర్యాలీ మరియు 3కె రన్ నిర్వహించారు.ఈ సైకిల్ ర్యాలీ మరియు 3కె రన్ లను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని యువకులు,విద్యార్థులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది,శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్ లు అందరూ దాదాపుగా 450 మంది వరకు పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో ఉత్సహంగా పాల్గొన్నారు.ఇట్టి ర్యాలీలు అనంతగిరి చెక్ పోస్ట్ దగర మొదలై హరిత రిసోర్ట్స్‌లో ముగిసింది.ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ.....పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఈ రోజు సైకిల్ ర్యాలీ మరియు 3కె రన్ లు నిర్వహించడం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం దేశ అంతర్గత భద్రత కాపాడుతూ వీరమరణం పొందిన పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. అసాంఘిక శక్తులతో పోరాడుతూ చనిపోయిన అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం అందరం అండగా ఉందామని తెలిపారు. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారిని గౌరవించుకుందామని మరియు ఇట్టి ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు యు.రవీందర్ రెడ్డి,పివి.మురళీధర్,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ఏఆర్ డిఎస్పి వీరేశ్ ,ఇన్స్పెక్టర్‌లు, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, యువకులు,విద్యార్థులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తస్వర్ అలీ,గోవర్ధన్ రెడ్డి,హఫీజ్,సతీష్, నారాయణ,మాణిక్ ప్రభు,పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది,శిక్షణ పోలీస్ కానిస్టేబుల్స్‌లు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

# గ్యార్మి షరీఫ్ పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 25):
కొడంగల్ పట్టణంలోని మక్కా మస్జీద్‌లో శుక్రవారం మైనారిటీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం. గౌసన్ ఆధ్వర్యంలో గ్యార్మి షరీఫ్ పోస్టర్ విడుదల చేశారు. గ్యార్మి ఉత్సవాల్లో భాగంగా వచ్చే నెల 1న జామే మస్జీద్ నుంచి పోలీస్‌స్టేషన్ సమీపంలో గల మహిబూబ్‌సుభానీ దర్గా వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలతో శనివారం ఉదయం జామే మస్జీద్‌లో అన్నదానం నిర్వహి ంచనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ కరీం, ఎండీ.సర్తాజ్ హుసేన్, నిసారుల్లాబేగ్, షేక్ ఆదిల్, షేక్ ఆబీద్, ఖలీల్, ఆమేర్ హుసేన్, సయ్యద్ ఇసాక్‌పాష, సయ్యద్ ఖైరాత్ అలీ, ఖయ్యూం, అబ్దుల్ జబ్బార్, ఎస్ఎస్‌కే.సలీం, హైమద్‌ఖాన్, షబ్బీర్ అలీ, అబ్దుల్ ఖాదర్, వాహేద్ తదితరులు పాల్గొన్నారు.

# 292 మందికి వస్తువులను పంపిణీ చేశాం...

● ఇందులో ఎలాంటి పొరపాటు జరగలేదు

● మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 25)ః వికారాబాద్ మున్సిపల్‌లో పని చేస్తున్న ప్రతి ఒక్క కార్మికుడికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని ఇందులో ఎలాంటి పొరపాటు జరగలేదని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం సూర్య ధినపత్రికలో వచ్చిన వార్తకు ఆమె శుక్రవారం స్పందించి సూర్య ప్రతినిధికి వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వికారాబాద్ మున్సిపల్‌లో శానిటేషన్ వర్కర్లు 177తో పాటు వివిధ విభాగాలలో పని చేస్తున్న వారు మొత్తం 292 మంది ఉన్నారని తెలిపారు. ఈ 292 మందికి గత ఆగస్టు 15న నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. ఈ వస్తువులకు మొత్తం 27.51 లక్షలు ఖర్చు అయినట్లు తెలిపారు. ఇందులో ఎలాంటి నిధుల దుర్వినియోగానికి ఆస్కారం లేదని పేర్కొన్నారు. మున్సిపల్‌లో పని చేస్తున్న శానిటేషన్ విభాగంకు చెందిన సిబ్బంది సరైన సమాచారం తెలుపకపోవడంతో సమస్యకు ధారి తీసిందన్నారు. మున్ముందు ఇలాంటి పొరపాటు చేయకుండా మున్సిపల్ అధికారులకు సూచిస్తామని తెలిపారు.

# ధర్మ యుద్ధం మహాసభను విజయవంతం చేయాలి

● ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వై.రాములు మాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)ః ఈనెల 29న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జరిగే ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధం మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల అధ్యక్షులు వై.రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగలి వెంకట్రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మాదిగ, అధికార ప్రతినిధి బొమ్మిరెడ్డి పల్లి.మొగులయ్య మాదిగ తెలిపారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... 29న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జరిగే ధర్మ యుద్ధం మహాసభకు ఉమ్మడి కుల్కచర్ల మండలంలోని మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు సూచించారు. ఈ ధర్మ యుద్ధ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ వర్గీకరణ సాధించిన మహా నాయకుడు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నాట్లు తెలిపారు. కావున మండలంలోని మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత యువశక్తి యువజన సంఘం మండల కోశాధికారి శివుని చుక్కయ్య మాదిగ, కుల్కచర్ల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జెట్టిగళ్ల వెంకటయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ కులక్చర్ల మండల ఉపాధ్యక్షులు బక్కని ఆనందు మాదిగ, పుట్టపాడు రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి పుర్ర.బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, ఇప్పాయిపల్లి మొగులయ్య మాదిగ, పీరంపల్లి శ్రీనివాస్ మాదిగ, దగ్గుల సురేష్ మాదిగ, వార్ల. హనుమంతు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామకంఠం స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న

# భవన నిర్మాణాన్ని నిలిపివేయించండి

● కుల్కచర్ల ఎంపిడిఓ రామకృష్ణ నాయక్‌కు వినతి పత్రం అందించిన సాల్వీడ్ దళిత యువజన సంఘం



ఎంపిడిఓ రామకృష్ణ నాయక్‌కు వినతి పత్రం అందించిన సాల్వీడ్ దళిత యువజన సంఘం నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25)గ్రామకంఠం స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని కోరుతూ కుల్కచర్ల ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ ను సాల్వీడ్ గ్రామ దళిత యువజన సంఘం ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామ పంచాయతీలో నిర్మాణంలో ఉన్న దళిత కమ్యూనిటీ భవనం ఎదురుగా గ్రామానికి చెందిన కుమ్మరి గుండయ్య అక్రమంగా కమర్షియల్ భవన నిర్మాణాన్ని చేపట్టాడని, గతంలో తన పాత ఇంటి నిర్మాణాన్ని కూడా గ్రామ కంఠంలో పంచాయతీకి సంబంధించిన భూమి లోనే కట్టాడని తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్నందున తక్షణమే స్పందించి నిర్మాణం నిలిపివేసి సదరు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత యువజన సంఘం సభ్యులు ఎల్ నర్సింహులు, లక్ష్మయ్య, పి.అనిల్, ఎల్.రాములు బాబు, శంకర్, నరేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రేగడిమైలారంలో కాంగ్రెస్ సీనియర్ నేత కుటుంబాన్ని పరామర్శించనున్న సీఎం

బొంరాస్‌పేట్, అక్టోబరు 25 (మేజర్ న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని రేగడిమైలారంలో ఇటీవలే అనారోగ్యంతో కాంగ్రెస్ సీనియర్ నేత నర్సిరెడ్డి మృతి చెందారు. శనివారం మద్దూర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో రేగడిమైలారంలో నర్సిరెడ్డి కుటుంబాన్ని సీఎం పరామర్శించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ తెలిపారు. కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

# బొంరాస్‌పేట్ మీదుగా వికారాబాద్‌కు బస్సు సర్వీసు ప్రారంభం




వికారాబాద్‌కు బస్సును ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, అక్టోబరు 25 (మేజర్ న్యూస్): బొంరాస్‌పేట్ మండలం మీదుగా వికారాబాద్‌కు నూతన సర్వీసు బస్సును ప్రారంభించారు. శనివారం నూతన బస్సును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ తదితరుల ఆధ్వర్యంలో బస్సును ప్రారంభించారు. ప్రతీ రోజు ఉదయం 8:15 గంటలకు కొడంగల్ నుంచి బస్సు బయలుదేరి వయా బొంరాస్‌పేట్ మీదుగా మదన్‌పల్లి, నాగారం, బురాన్‌పూర్, మోమ్లా గ్రామాల మీదుగా వికారాబాద్‌కు దయం 10 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి సాయంత్రం 4 గంటలకు బస్సు బయలుదేరి వచ్చిన రూట్లోనే బొంరాస్‌పేట్ మీదుగా సాయంత్రం 5:50 గంటలకు వికారాబాద్‌కు చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్రాములుగౌడ్, రాంచంద్రారెడ్డి, నర్సిములునాయుడు, మల్లికార్జున్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న ముగియనున్న సర్వే





వికారాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 25):వికారాబాద్ మున్సిపల్ లో కొనసాగుతున్న మాస్టర్ ప్లాన్ సర్వే మరో రెండు రోజుల్లో పూర్తికానుంది. ఇప్పటి వరకు సర్వే ఆఫ్ ఇండియా అధికారులు 80 శాతం సర్వేను పూర్తి చేశారు. ఇందుకోసం 100పాయింట్లను గుర్తించారు. డ్రోన్ ద్వారా 700 ఎకరాలు ఒకే సారిసర్వే చేస్తున్నారు. గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లను గుర్తించిన తరువాత ఆ డ్రోన్ అక్కడివరకు వెళ్లి తిరిగి ఏ పాయింట్ నుంచి డ్రోన్ ఎగిరిందో అక్కడికే చేరుకుని సర్వే పూర్తిచేస్తారు. అయితే సర్వే ఈ నెల 28వ తేదీతో ముగియనుంది. మున్సిపాలిటీ పరిధి32వేల ఎకరాలకు సంబంధించిన పూర్తివివరాలతో కూడిన వివరాలను బేస్‌మ్యాప్ పూర్తి చేసి ఉన్నతాధికారులకు ఈసర్వే బృందం అప్పగించనుంది. ఈ సర్వే డిపిఓ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. సర్వే చేస్తున్న వారిలో సర్వే ఆఫ్ ఇండియా అధికారుల తోపాటు మున్సిపల్ సిబ్బంది రాజశేఖర్ ఉన్నారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

● ఇటీవల దేశంలో విమానాలకు బాంబు బెదిరింపులు

● కొన్ని రోజుల వ్యవధిలోనే వందల కొద్దీ బెదిరింపు కాల్స్

● హైదరాబాద్ నుంచి ఛండీగఢ్ వెళుతున్న విమానానికి బెదిరింపు

● విమానంలో 130 మంది ప్రయాణికులు




గత కొన్ని రోజులుగా దేశంలో విమానాలకు బెదిరింపులు రావడం తీవ్రమైంది. స్వల్ప వ్యవధిలోనే వందల కొద్దీ బెదిరింపు కాల్స్ వస్తుండడం కేంద్ర పౌరవిమానయాన శాఖకు తలనొప్పిగా మారింది. కాల్ వచ్చిన ప్రతిసారి విమానాలను తనిఖీ చేయడం, ఏమీ లేదని తేలడం... ఇదొక నిత్య ప్రహసనంలా మారింది.

తాజాగా, శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఇండిగో విమానానికి బెదిరింపు కాల్ వచ్చింది. ఆ విమానం హైదరాబాద్ నుంచి ఛండీగఢ్ వెళ్లాల్సి ఉంది. బెదిరింపు కాల్ నేపథ్యంలో... విమానాశ్రయంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

విమానంలో 130 మంది ప్రయాణికులు ఉండగా... వారందరినీ కిందికి దింపి, విమానంలో అణువణువు సోదా చేశారు. విమానంలో బాంబు లేదని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఆ ఇండిగో విమానం ఛండీగఢ్ వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మాల జనాభా నిష్పత్తిని తేల్చిన తర్వాతనే వర్గీకరణ

▶▶ మాలల సత్తను చాట వలసిన అవసరం ఉంది ▶▶ నవంబర్ 10న మాల కుటుంబాలు ఏకం...



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 25): మీర్పేట్లో నవంబర్ 10న జరిగే మాలల మహాసభ నిర్వహించడానికి మాల కుటుంబాలు ఏకం కావాలని మాల సంఘం నాయకులు ఎంగాల యాదగిరి పిలుపునిచ్చారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గాయత్రీ నగర్ లోనీ ఉన్న సమతా భవనంలో మాల సంఘాల ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ....ఎస్సీ వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకించారు. ఈ ప్రాతిపాదికన లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పినట్లుగానే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు ఇవ్వడం జరిగిందని, మాల సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. బాలాపూర్ మండలంలో ఉన్న మాల కుటుంబాలను ఏకం చేసి నవంబర్ 10న మీర్పేట్ లో సభ నిర్వహించడానికి తీర్మానం చేసుకున్నారు. మాలలు జనాభాలో చాలా తక్కువగా ఉన్నారని తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. మాల జనాభా నిష్పత్తిని తేల్చిన తర్వాతనే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో జరిగే మాలల ఆత్మగౌరవ సభకు భారీగా జన సమీకరణ చేయడానికి కసరత్తు చేయాలని పలువురు నాయకులు నిర్ణయించారు. మాలలు మనువాదులని గ్లోబల్ ప్రచారం చేస్తూ నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. మాలలు ఎప్పుడు మార్పు కోసమే పని చేశారని గుర్తు చేశారు. ఇకనుంచి మాలల సత్తాను చాట వలసిన అవసరం ఉందన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు నిర్మాణ చేయవలసిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సైంటిస్టు రాజేశ్వరరావు, కార్పొరేటర్ గజ్జల రామచందర్, యువజన నాయకుడు చౌవ్వ శ్రావణ్ కుమార్, మాల సంఘం నాయకుడు ఎంగల యాదగిరి, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ సత్య నారాయణ, కోటేశ్వరరావు, శ్రీనివాస్, మేకల పాండు, సురేష్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 25 ) : చేవెళ్ల నియో జకవర్గం శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు దక్షిణ కొరియా (సియోల్) పర్యటన ముగించు కొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎల్లుగంటి మధుసూదన్ రెడ్డి , చేవెళ్ల వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి , కుమ్మరి చెన్నయ్య , మహేందర్ ముదిరాజ్, రాజు గౌడ్ , సుభాష్ రెడ్డి , రవీందర్ నాయక్ , కిషోర్ నాయక్ , శేఖర్, ప్రభాకర్ రెడ్డి, మహమ్మద్ అహ్మద్ జానీ, సత్యం, చేవెళ్ల స్వామి, వరప్రసాద్, టేకులపల్లి రాఘవేంద్ర స్వామి, ప్రశాంత్, రమేష్, జలీల్, రాములు, రాజశేఖర్ రెడ్డి, శేఖర్ గార్లతో కలిసి ఘన స్వాగతం తెలియజేయడం జరిగింది.

# ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలి

– ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరింహ్మా

షాద్నగర్, మేజర్న్యూస్ (అక్టోబరు 25): కాంగ్రెస్ ప్రభుత్వంపై మరో పోరాటానికి మాదిగలంతా సిద్ధం కావాలని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నర్సింహ్మా మాదిగ పిలుపు ఇచ్చారు. శుక్రవారం షాద్నగర్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నర్సింహ్మా మాట్లాడుతూ ఈ నెల 29న తుక్కుగూడలో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సుప్రింకోర్టు నిర్ణయాన్ని అమలు చేయకుండా మాదిగ జాతిని వంచిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తుక్కుగూడ శ్రీకళాశ్రీ ఫంక్షన్ హాల్లో నిర్వహించే మాదిగల దర్మయుద్ధ మహాసభ కార్యక్రమానికి ఎమ్మార్పిస్ రాష్ట్ర నాయకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమానికి గ్రామాల నుండి అధిక సంఖ్యలో మాదిగ సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పిఎస్ నాయకులు కల్లెపల్లి బాల్రాజ్ మాదిగ, నాగభూషణ్ మాదిగ,ఆంజనేయులు మాదిగ, శ్రీనివాస్ మాదిగ, ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లోకి సరికొత్త సిఎన్జి ఫ్రీడమ్ వాహనాన్ని ప్రారంభించిన సీఐ ప్రమోద్ కుమార్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25 )పెట్రోల్ భారం తగ్గించుకునేందుకు మార్కెట్లో సరికొత్త అజౌఉ ఫ్రీడమ్ ద్విచక్ర వాహనాన్ని ఆమనగల్ సీఐ ప్రమోద్ కుమార్ ఎస్సై వెంకటి లు ప్రారంభించారు. ఆమనగల్లు బజాజ్ షోరూం నుంచి శుక్రవారం ద్విచక్ర వాహనం మార్కెట్లోకి వచ్చింది. శ్రీరామ అండ్ కో మోటర్స్ ఎండి. రామకృష్ణ రాజు, మేనేజర్ బిక్కన్ లు సిఎన్జి వాహన ప్రత్యేకతను వివరిస్తూ.. రెండు కిలోల సిఎన్జి నింపుకుంటే 100 కిలోమీటర్ల మైలేజీ వస్తుందని, కస్టమర్ లకు ఒక కిలోమీటర్ కు రూపాయి ఖర్చు అవుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్రోల్ లీటర్ 110 ఉందని, లీటర్ 50 నుంచి 60 కిలోమీటర్ల నుంచి మైలేజ్ రాదని, ఈ వాహనం వల్ల కాలుష్యం ఉండదని అన్నారు. ఈ బైక్ విలువ రూ.95 వేల నుంచి రూ.1.10 లక్షలు ఉంటుందని వారు పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల్లో పాగా వేస్తాం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి



ఫరూఖ్నగర్, మేజర్న్యూస్ (అక్టోబరు 25) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ బీజేపీ అభ్యర్థులు విజయం సాధించి పాగా వేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఫరూఖ్నగర్ మండలంలోని లింగారెడ్డిగూడ, నాగులపల్లి, రాసుమల్లగూడ, ఎలికట్ట, రంగంపల్లి, ఎల్లంపల్లి, కందివనం, దేవునిపల్లి, అయ్యవారిపల్లి, భీమారం, రాయికల్, అన్నారం గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయిలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేసినట్లయితే స్థానిక సంస్థల్లో సులువుగా గెలుపును అందుకోవచ్చన్నారు. పార్టీ నిర్దేశించి విధంగానే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. షాద్నగర్ నియోజకవర్గంలో 50 వేలకు తగ్గకుండా సభ్యత్వ నమోదు జరగాలని అందుకోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, నరేందర్ రెడ్డి, సురేష్, రవి, భీమయ్య, చందర్, అజయ్, సుమన్ గౌడ్, కిరణ్, లింగం, శివ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తరలి వెళ్ళిన మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 25 )మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ప్రతిపాదికన పని చేస్తున్న వర్కర్స్, సిబ్బంది నూతన పిఆర్సి, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న చలో హైదరాబాద్ లో నిర్వహించే మహాధర్న కార్యక్రమానికి వాహనాలలో తరలి వెళ్లారు. శుక్రవారం ఆమనగల్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య పనులు చేసిన అనంతరం వాహనాల్లో హైదరాబాద్ తరలి వెళ్లినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హైదరాబాద్ లోని సి డి ఎం ఏ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు న్యాయబద్ధంగా పోరాటం సాగిస్తామని తెలిపారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 25): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ విద్యుత్ సబ్స్టేషన్ లో నిర్వహణ మరియు పనుల కారణంగా విద్యుత్ సరఫరా ఆపీయడం జరుగుతుందని ఏ ఈ శ్రీనివాసు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉండని ప్రాంతాలు శ్రీశ్రీ హోమ్స్, మధురానగర్, విశాఖ నగర్, వసంత విహార్, ఆర్ వి ఆర్ కాలనీ, రాజీవ్ గృహకల్ప 11కేవి ఆర్ జీ కే ఫిడర్ ఒంటి గంట 30 నిమిషాల నుండి రెండు గంటల వరకు ఆపేయడం జరుగుతుంది వినియోగదారులు సహకరించాలనిఏ ఈ కోరారు.

# జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మహిళలకు వృత్తి నైపుణ్యా శిక్షణ



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 25): అల్మాస్గూడ వినాయక హిల్స్ కమ్యూనిటీ హాల్లో మహిళలకు వృత్తి నైపుణ్యా శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ బోయపల్లి దీపిక రెడ్డి ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వినాయక హిల్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ పార్క్ వద్ద జన శిక్షణ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో డివిజన్ వాసుల కొరకు మహిళలకు వృత్తి నైపుణ్య(బ్యూటిషన్,టైలరింగ్,క్యాండీల్,మేకింగ్) మొదలగు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జన శిక్షణ సంస్థాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి హాజరై ఆమె ప్రారంభించారు. అనంతరం దీపిక రెడ్డి మాట్లాడుతూ.... ఆసక్తి గల మహిళలు వినాయక హిల్స్ కమ్యూనిటీ హాల్ పార్కు నందు బ్యూటిషన్, టైలరింగ్, క్యాండిల్ మేకింగ్, లాంటి విభాగాలలో శిక్షణ పొందవచ్చునని అన్నారు. జన శిక్షణ సంస్థాన్ వారు మహిళలకు అందిస్తున్న మంచి అవకాశం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థాన్ సభ్యులు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.